Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, జూలై 28, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పహల్గాం దాడి, సిందూర్‌పై నేడు పార్లమెంటులో చర్చ

### ::: మారథాన్ చర్చను నిర్వహించనున్న ఉభయ సభలు

న్యూఢిల్లీ: వారం రోజులపాటు అంతరాయాల మధ్య నడిచిన పార్లమెంటు వర్షకాల సమావేశాల్లో నేటి నుంచి ఉత్కంఠభరితమైన చర్చ జరగనుంది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై తలపడేందుకు ఉభయ సభల్లోని అధికార, ప్రతిపక్ష కూటములు సిద్ధమయ్యాయి. జాతీయ భద్రత, విదేశాంగ విధానం వంటి కీలక అంశాలు కావడంతో మాట్లాడేందుకు ఇరు పక్షాల అగ్ర నేతలు సిద్ధమవుతున్నారు.






# యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

## వనమహోత్సవానికి ఉమ్మడి ఖమ్మంలో పైలెట్ ప్రాజెక్టు

## కొత్తగూడెంలో జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

భద్రాద్రి కొత్తగూడెం: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి 25 ఎకరాలకు తగ్గకుండా స్థలాన్ని సేకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. 2,600 మంది పిల్లలు ఉండే క్యాంపస్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని, 25 ఎకరాలకు పైగానే స్థలాన్ని తీసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. కొత్తుగూడెంలో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథుకాల అమలు, అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో భట్టి మాటుట్లుడారు. హరితహారం పేరుతో విరివిగా మొక్కలు నాటామని గత ప్రభుత్వం చెప్పుకుందని, ఉమ్మడి జిల్లాలో ఏదైనా ఒక మేజర్ పంచాయతీని యూనిట్‌గా తీసుకొని గడిచిన పదేళ్లలో అక్కడ నాటిన మొక్కలు ఎన్ని? చేసిన ఖర్చు ఎంత? ఇప్పటివరకు బతికి ఉన్న మొక్కలు ఎన్ని అనే కచ్చితమైన వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను అనుసరించి రాబోయే రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమాన్ని లోపరహితంగా

(మిగతా 2వ పేజీలో)

## సింగపూర్‌తో గ్యాప్ సరిచేయడానికే వచ్చాను: సీఎం చంద్రబాబు

**సింగపూర్ లో తెలుగు వారితో సీఎం చంద్రబాబు సమావేశం**

**సింగపూర్ మళ్లీ ఏపీ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చన్న చంద్రబాబు**

**కానీ జరిగిందేమిటో వారికి వివరిస్తానని వెల్లడి**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన తొలిరోజున ఏపీఎన్ఆర్ టీ భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలుగు డయాస్పొరా కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగపూర్ తో పాటు, పొరుగున్న మరో ఐదు దేశాల నుంచి తెలుగు ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరంగా ప్రసంగించారు. "సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం... గౌరవం. నీతి, నిజాయతీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వెర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు

(మిగతా 2వ పేజీలో)



# నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు

## కాంగ్రెస్ పాలనలో అంతటా అవినీతి, అక్రమాలే

## 20 నెలల్లో విషాహారంతో అనేకమంది విద్యార్థులు మృతి

## ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో కేటీఆర్ మండిపాటు

వరంగల్: తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నీళ్ల నారా చంద్రబాబునాయుడికి, నిధులు రాహుల్‌గాంధీకి, నియామకాలు చంద్రబాబు తొత్తులకు ఇస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగి ప్రజాధనం లూటీ అవుతోందని ఆరోపించారు. కేటీఆర్ ఆదివారం హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద పరకాలలో 'పోచంపల్లి ఫౌండేషన్'ఆధ్వర్యంలో మహిళలకు కేసీఆర్ కిట్లు, కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. అనంతరం పరకాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సదస్సులో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో 111 మంది గురుకుల విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ అయినట్టు తెలిసిందని ఆందోళన


(మిగతా 2వ పేజీలో)



## నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



## నేడో రేపో పీసీ ఘోష్ కమిషన్ నివేదిక



## ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్... నలుగురు మావోల మృతి



# చేతగానితనం వల్లే వరుస ఘటనలు

### ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించిన హరీశ్

నాగర్‌కర్నూల్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం వల్లే పాఠశాలల్లో వరుస గా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం ఉయ్యాలవాడలోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 80 మంది వరకు విద్యార్థులు ఆస్ప త్రిలో చేరారని చెప్పారు. ఇటీవల కాలంలోనే జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి బీసీ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్, హుజూరాబాద్ బీసీ గురుకులంలో ఎలుకలు కరిచి విద్యార్థులు ఆస్పత్రిలో

(మిగతా 2వ పేజీలో)

# దమ్ముంటే చర్చకు రా..

### కెటిఆర్‌కు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్



ఉమ్మడి కరీంనగర్ : ఎపి బిజెపి ఎంపి సిఎం రమేశ్ చేసిన ఆరోపణలు అబద్ధమని చెబుతున్న కెటిఆ ర్ అందుకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఆదివారం ఇక్కడ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నేను సవాల్ చేస్తున్నా. .వేదికను ఏర్పాటు చేస్తా..సిఎం రమేశ్‌ను తీసుకొస్తా. ఆధారాలతో సహా వివరిస్తా. డేట్, టైం ఫిక్స్ చెయ్%ఔ% దమ్ముంటే చర్చకు ' అని సవాల్ చేశారు. 'సిఎం రమేశ్ కూడా ఇదే చెబుతున్న డు కదా? "కవితను జైలు నుండి విడిపిస్తే విలీనం చేస్తామని కెసిఆర్ కొడుకు ప్రతిపాదిస్తే%ఔ% బిజెపి ఒప్పుకోలేదు. అది జరగని పని. అవినీ తి, కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్‌ను విలీనం చేసుకోవడమే ఉండదు" అని తేల్చిచెప్పారు కదా? అని అన్నారు. ముఖ్యమంత్రి పదవికి కనీస గౌరవం ఇవ్వాలనే సోయి లేకుండా హౌలే, వాడు, నీ బొంద అని కెటిఆర్ మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కనీస సంస్కారం లేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. కాంగ్రెసోళ్లకు సిగ్గు లేదు%ఔ%చేతకాని దద్దమ్మలు వాళ్లు అని వ్యాఖ్యానించారు. ప్రధానిని, బిజెపి నేతలను దూషిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. తమ కార్యకర్తలే నీ సంగతి చూస్తారని కెటిఆర్‌ను ఘాటుగా హెచ్చరించారు. అడ్డగోలుగా సంపాదించిన సొ మ్ముతో బలిసి సోషల్ మీడియా ద్వారా ఇష్టానుసారం రాయిస్తూ తమపై దుష్ప్రచారం చేస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేది అది బిసి డిక్లరేషన్ కాదని ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ బిల్లును తీసుకొచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో 27 శాతం రిజర్వేషన్లు బిసిలకు అమలవుతున్నాయని, అదనంగా బిసిలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు న్నారని ఆరోపించారు. అంటే తెలంగాణలో వంద శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబోతోందని మండిపడ్డారు. అట్లాంటప్పుడు అది బిసి డిక్లరేషన్ ఎట్లా అవుతుంది? అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే"అని స్పష్టం చేశారు. బిసి జాబితా నుండి ముస్లింలను తొలగించేదాకా ఆ బిల్లును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బిసిలకు అమలు చేస్తేనే సంపూర్ణ మద్దతిచ్చి బిల్లు ఆమోదానికి

(మిగతా 2వ పేజీలో)



# రాంచందర్‌రావు ఫైటర్ కాదు రైటర్

### ::: బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్ : ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాంచందర్‌రావు రైటర్ మాత్రమేనని, ఫైటర్ కాదని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. కానీ వ్యక్తిగతంగా ఆయన మంచి వ్యక్తి అన్నారు. అమిత్ షా తనకు ఫోన్ చేశారని, బీజేపీలో చేరతారని వస్తున్న వార్తలపై ఆ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. అవన్నీ ఫేక్ వార్తలు అని, అమిత్ షా

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనగళం - మనబలం
సోమవారం,
జూలై 28, 2025

# సింగపూర్‌తో గ్యాప్ సరిచేయడానికే వచ్చాను: సీఎం చంద్రబాబు


సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళతారు. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది. నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది... రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా... తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రాయాన్ని... సింగపూర్ ప్రభుత్వంలో, సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్ కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను. సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు... మీ మీద కూడా ఉంది" అని చంద్రబాబు భావోద్వేగంగా స్పందించారు.

### పెట్టుబడులతో రండి

"గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ఏపీలో 20 పోర్టులు వస్తాయి.. 15-20 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు.

### ఏపీలో వెంకన్న ఉండడం మన అదృష్టం

"తిరుపతి బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలున్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని




అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి. సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం. సింగపూర్ లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారత హైకమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను" అని చంద్రబాబు చెప్పారు.

### సరైన నాయకుడు ప్రధాని మోదీనే

"ప్రస్తుతం భారత దేశానికి ప్రజలే ఆస్తి. గతంతో పోల్చుకుంటే ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి గౌరవం పెరిగింది. ఈ సమయంలో దేశానికి సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో చాలా మంది ప్రధానులు... చాలా మంది సీనియర్ లీడర్లను చూశాను. రైట్ టైమ్, రైట్ ప్లేస్, రైట్ లీడర్ నరేంద్ర మోదీ. మోదీ మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో మోదీ ప్రపంచంలోనే పాపులర్ లీడరుగా నెంబర్-1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత మోదీ వల్లే వచ్చింది. ఇలాంటి సమయంలో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి. నరేంద్ర మోదీ వికసిత్ భారత్ నినాదంతో వెళుతన్నారు. నేను స్వర్ణాంధ్ర సంకల్పంతో ముందుకెళుతున్నాను" అని అన్నారు.

# యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

అమలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

### మహిళా సంఘాలకు చేపపిల్లల బాధ్యత..

మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే చేపపిల్లల పెంపకం బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించే యోచనలో ఉన్నట్టు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. గతంలో నిర్మించిన, మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వివరాలను గ్రామాల వారీగా సేకరించాలని, వీటిని ఆగస్టు 15లోగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ వానాకాలంలో వరద ముప్పు ఎదుర్కొనేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు

వ్యక్తంచేశారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో పదుల సంఖ్యలో విద్యార్థులు మరణిస్తే ప్రభుత్వం ఏం చేస్తుందని నిలదీశారు. మీ పిల్లలకు ఇలాంటి విషాహారమే పెడతారా? అని ప్రశ్నించారు. అందాల పోటీలకు వచ్చిన ప్రపంచ సుందరీమణులు, వారిని చూసి సొంగకార్చే వారి కోసం ఒక్కో భోజనానికి రూ.లక్ష చెల్లించిన ఈ ప్రభుత్వం.. విద్యార్థులకు రూ.150 వెచ్చించలేదా? అని ప్రశ్నించారు.

### కాళేశ్వరం కుట్ర వెనుక కాంగ్రెస్ ఉందేమో..

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ ఫియర్‌లు కుంగడానికి కాంగ్రెస్ నేతలే కుట్రచేశారా? అన్న అనుమానం కలుగుతోందని కేటీఆర్ అన్నారు. టెక్స్‌టైల్ పార్కులో రూ.137 కోట్ల అంచనాలు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో రూ.297 కోట్లకు పెరిగాయని ఆరోపించారు. కాల్వ నిర్మాణం పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.167 కోట్లు దోచుకోవాలనుకున్నారని ధ్వజమెత్తారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తామని తెలిపారు. తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 వేల బాకీ ఉందని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఆడబిడ్డలు కర్రుకాల్చి వాత పెట్టాలని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత ఇజ్జత్ లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినే చూస్తున్నానని దుయ్యబట్టారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ బండా ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ ఉన్నారు.

# ఛత్తీస్ గఢ్ లో మరో ఎన్ కౌంటర్... నలుగురు మావోల మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. మృతులపై మొత్తం రూ. 17 లక్షల రివార్డు ఉంది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ దళాలు బాసగూడ, గంగలూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దక్షిణ-పశ్చిమ కారిడార్‌లో మావోయిస్టుల కార్యకలాపాలపై నిర్దిష్ట నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ ప్రారంభించాయి. నిన్న సాయంత్రం ప్రారంభమైన కాల్పులు రాత్రంతా అడపాదడపా కొనసాగాయి. మృతి చెందిన మావోయిస్టులను హుంగా, లక్కె , భీమే, నిహాల్ అలియాస్ రాహుల్ గా గుర్తించారు. వీరంతా నిషేధిత సీపీఐ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ బ్యూరోకు చెందినవారని అధికారులు తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి భద్రతా సిబ్బంది భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్, ఒక ఇన్‌సాస్ రైఫిల్, ఒక .303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఒక బీజీఎల్ లాంచర్, ఒక సింగిల్ షాట్ 315 బోర్ రైఫిల్, ఒక ఏకే-47 ఉన్నాయి. అనేక మ్యాగజీన్‌లు, లైవ్ రౌండ్లు, గ్రనేడ్‌లు, బీజీఎల్ సెల్‌లు, మావోయిస్టు సాహిత్యం, నిత్యావసర వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నారు.

# నేడో రేపో పీసీ ఘోష్ కమిషన్ నివేదిక

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై సుదీర్ఘ విచారణ నిర్వహించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఒకటిరెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. జస్టిస్ చంద్రఘోష్ ఆదివారం హైదరాబాద్‌కు చేరుకోగా, ఆయనకు విమానాశ్రయంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్, సీఈ విజయ్‌భాస్కర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ నెలాఖరుతో కమిషన్ గడువు ముగియనుండగా, ఆలోపే ప్రభుత్వానికి నివేదికను సమర్పించేందుకు జస్టిస్ ఘోష్ ఏర్పాట్లు చేసుకున్నారు. నివేదికలోని అంశాలు బయటకి పొక్కకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ బరాజ్ కుంగిపోగా.. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం బుంగలు ఏర్పడి నీళ్లు సీపేజీ అయ్యాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బరాజ్‌ల నిర్మాణంలో సాంకేతిక లోపాలతో పాటు అవినీతి ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్‌తో విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 16 నెలలకు పైగా విచారణ నిర్వహించింది.

# నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్: ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర సచివాలయంలో సమావేశం కానుంది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, వర్షాకాల అసెంబ్లీ సమా వేశాల నిర్వహణపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. గిగ్ వర్కర్స్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న బిల్లు, గో సంరక్షణ విధివిధానాలపై సైతం చర్చించి మంత్రివర్గం ఆమోదించనుంది. కేంద్రం తీసుకున్న విధాన నిర్ణయం ఆధా రంగా ప్రైవేటు క్యాబ్ సేవలను రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకురావ డం వంటి అంశాలపై సైతం మంత్రివర్గ భేటీలో చర్చించే అవకాశం ఉంది.

# చేతగానితనం వల్లే వరుస ఘటనలు

చేరారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 20 నెలల సమయంలో రాష్ట్రంలోని గురుకు లాల్లో 100 మంది విద్యార్థులు చనిపోయారని, అయినా సీఎం రేవంత్ రాతి గుండె కరగడం లేదన్నా రు. విద్యాశాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయన సొంత జిల్లాలోనే రోజుకో సంఘటన జరుగుతుంటే ఏమనాలని ప్రశ్నించారు. తాము పాఠశాలను సందర్శించేందుకు వస్తున్నామని తెలిసి, విద్యార్థుల ను చికిత్స మధ్యలోనే హడావుడిగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారన్నారు. గురుకులాల్లో చోటు చేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా కేసు స్వీకరించాలని రెండు చేతులు జోడించి హరీశ్‌రావు అభ్యర్థించారు. పాఠశాలను సందర్శించిన వారిలో మాజీమంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాలరాజు ఉన్నారు.



# దమ్ముంటే చర్చకు రా..

కేంద్రాన్ని ఒప్పిస్తామని చెప్పారు. 50 శాతం రిజర్వేషన్ల గేట్లను బద్దలు కొట్టడం ద్వారా హిందుత్వాన్ని దెబ్బకొడతామంటూ మొన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పత్రికల్లో చూసి హిందువులంటే ఎంత ద్వేషమో ఆయన మాటల్లోనే అర్ధమవుతోందని అన్నారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే పెద్దమ్మ గుడి కూల్చివేత

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లిం ఓట్ల కోసమే పెద్దమ్మగుడి కూల్చివేత అని ఆరోపించారు. ప్రతి ఏటా బోనాల పండుగను నిర్వహించుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. హిందువులంటే అంత చులకనా? తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జూ బ్లిహిల్స్ ఉప ఎన్నిక జరగబోతోంది కాబట్టి ఆ నియోజకవర్గంలో 30 శాతం ఓట్లున్న ఒక వర్గం వారిని సంతృప్తిపరిచేందుకు పెద్దమ్మ గుడిని కూల్చినట్లు అర్థమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి..లేనిపక్షంలో హిందువుల దమ్మేందో చూపిస్తామని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల్లో కూడా బిజెపి అత్యధిక స్థానాలు గెలవబోతోందని జోస్యం చెప్పారు. ఎందుకంటే.. గ్రామాల్లో నిధులు ఎవరిస్తున్నారు? కేంద్రమే ఇస్తోంది కదా? మరి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఎందుకు ఓట్లు వేయాలి? ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.

# రాంచందర్‌రావు ఫైటర్ కాదు రైటర్

తనకు ఫోన్ చేశారని వార్తలు వస్తున్నాయని తాను అంతపెద్ద వ్యక్తిని కాదని రాజాసింగ్ అన్నారు. ఎప్పుడు కూడా అమిత్ షా తనకు ఫోన్ చేయలేదని , తాను చాలా చిన్నవ్యక్తిని అన్నారు. వాళ్లు పెద్ద మనుషులు అని ఎందుకు కాల్ చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లపాటు కేంద్రానికి లేఖ రాశానని, తెలంగాణలో జరుగున్న తప్పుల గురించి లేఖలో పేర్కొన్నానని అన్నారు. కానీ అది వాళ్ల వరకు చేరిందో లేదో అని అప్పటికే తెలంగాణలో పెద్దతప్పు జరిగిందన్నారు. ఇప్పటివరకు తెలంగాణ బీజేపీలో జరుగుతున్న సమస్యలను కేంద్రానికి చెప్పేవరకే ఎవరిని వదిలే ప్రసక్తిలేదని, ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి ఎవరితో నష్టం జరుగుతుందో అధికారంలోకి రాకుండా కుట్రలు ఎవరు చేసున్నారో వాటి వివరాలు బీజేపీ పెద్దలకు తప్పకుండా వివరిస్తానని తెలిపారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టాలంటే పార్టీకి ఫైటర?చ్చితంగా అవసరం ఉందన్నారు. తనపై కొందరు కుట్రలు చేస్తూ రాజాసింగ్ మళ్లీ పార్టీలోకి వస్తాడని సోషల్ మీడియాతో ప్రచారం చేస్తూ తన ప్రతిష్టను దిగజార్చే విధంగా పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పార్టీలో జరగుతున్న విషయాలను ఐబీ, ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి తెప్పించుకుంటుందని పేర్కొన్నారు. పార్టీని నాశనం చేస్తున్న వ్యక్తులను వదలిపెట్టే ప్రస్తకిలేదని, వారి అరాచకాలు, భాగోతం కేంద్ర పెద్దలకు వివరించే వరకు ఆపార్టీలో అడుగు పెట్టనని తేల్చి చెప్పారు.

# 'సిందూర్'తో సత్తా చాటాం

## ప్రధానమంత్రి మోదీ స్పష్టీకరణ

## రాజేంద్ర చోళ-1 జయంతి వేడుకలకు హాజరైన ప్రధాని

గంగైకొండ చోళపురం: భారతదేశ శక్తి సామర్థ్యాలు ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి తెలిసొచ్చాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులకు, మన శత్రువులకు సురక్షిత స్థానం అంటూ ఎక్కడా లేదన్న నిజాన్ని నిరూపించామని చెప్పారు. మన సార్వభౌమత్వంపై దాడి జరిగితే ప్రతిస్పందన ఎంత భీకరంగా ఉంటుందో అందరికీ తెలిసిపోయిందని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ దేశ ప్రజలకు నూతన ఆత్మవిశ్వాసాన్ని కలిగించిందని స్పష్టంచేశారు. ఆదివారం తమిళనాడులోని గంగైకొండ చోళపురంలో చొళరాజు రాజేంద్ర చోళ%-%1 జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 'ఆది తిరువత్తిరై' పేరిట నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రసంగించారు. రాజరాజ చోళ, ఆయన కుమారుడు రాజేంద్ర చోళ%-%1 చక్రవర్తుల పేర్లు మన దేశ గుర్తింపునకు పర్యాయపదాలు అని కొనియాడారు. వారు మనందరికీ గర్వకారణమని చెప్పారు. తమిళనాడులో భారీ ఎత్తున వారి విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. మన చరిత్రకు అవి దర్పణాలు అవుతాయని నరేంద్ర మోదీ అన్నారు. సాధారణంగా ప్రజాస్వామ్యం గురించి ప్రస్తావనకు వచ్చినప్పుడు యూకేలోని మాగ్నాకార్టా గురించి మాట్లాడుతుంటారని, నిజానికి వెయ్యి సంవత్సరాల క్రితమే చోళుల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థ అమల్లో ఉందని గుర్తుచేశారు.

### బృహదీశ్వర ఆలయంలో పూజలు

గంగైకొండ చోళపురంలో చోళ రాజులు నిర్మించిన బృహదీశ్వర ఆలయాన్ని ప్రధాని మోదీ దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మోదీ సంప్రదాయ వస్త్రాలు ధరించి, పవిత్ర జలంలో కూడిన కలశం చేతబూని ఆలయంలోకి ప్రవేశించారు. గర్భాలయంలో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపారాధన చేశారు. అనంతరం భారత పురావస్తు సర్వే విభాగం నిర్వహించిన ప్రదర్శనను తిలకించారు. అంతకముందు గంగైకొండ చోళపురంలో ప్రధాని మోదీ రోడ్ షోలో పాల్గొన్నారు. రహదారికి ఇరువైపులా జనం బారులు తీరి ఆయనకు స్వాగతం పలికారు. 3 కిలోమీటర్ల మేర జరిగిన ఈ రోడ్



షోలో బీజేపీ, ఏఐఏడీఎంకే పార్టీల జెండాలు రెపరెపలాడాయి.

### ప్రధానితో పళని స్వామి భేటీ

తమిళనాడు పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీతో శనివారం రాత్రి ఏఐఏడీఎంకే ప్రధా న కార్యదర్శి, తమిళనాడు మాజీ సీఎం పళని స్వామి సమావేశమయ్యారు. తిరుచిరాపల్లి ఎయిర్‌పోర్ట్‌లో ఈ భేటీ జరిగింది. తమిళనాడులో బీజేపీ, ఏఐఏడీఎంకే మధ్య పొత్తు కుదిరిన తర్వాత మోదీ, పళనిస్వామి కలుసుకోవడం ఇదే మొదటిసారి. రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై వారు చర్చించుకున్నట్లు సమాచారం

దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆదివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గొప్ప దార్శనికుడిగా, శాస్త్రవేత్తగా, గురువుగా, దేశభక్తుడిగా కలాం చిరస్మరణీయులు అని మోదీ కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి చేసుకొనే దిశగా కలాం ఆలోచనలు, ఆశయాలు యువతకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని స్పష్టంచేశారు.

# ఎప్పటికీ చంద్రబాబు మనుషులమేనని సీఎం రమేశ్ చెప్పారు

### ఈడీ, సీబీఐ పేరుతో భయపెడితే బీజేపీలోకి వెళ్లామన్నారు

### జీవితకాలంలో ఎక్కువ రోజులు బాబు ఇంట్లో, ఢిల్లీలోని రేవంత్ ఇంట్లోనే ఉన్నావ్

### సీసీటీవీ ఫుటేజీ తీద్దామా.. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్



హైదరాబాద్: 'ఎంపీ సీఎం రమేశ్ ఇంటికి కేటీఆర్ లేదా నేను వెళితే తప్పు ఏంటి? మమ్మల్ని ఈడీ, సీబీఐ పేరుతో భయపెడితేనే బీజేపీలోకి వెళ్లామని..మేం ఎప్పటికీ చంద్రబాబు మనుషులమేనని సీఎం రమేశ్ మాతో చెప్పారు' అని మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు. నీ జీవితకాలంలో ఎక్కువ రోజులు.. చంద్రబాబు ఇంట్లో, ఢిల్లీలోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలోనే ఉన్నావు. సీసీటీవీ ఫుటేజీ తీద్దాం పదా.. నువ్వు, నీ తమ్ముడు ఎన్ని రోజులు తుగ్లక్ రోడ్‌లోని నివాసంలో ఉన్నారో చూద్దాం' అని జగదీశ్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం తెలంగాణభవన్‌లో విలేకరులతో మాట్లాడా రు. 'రేవంత్‌రెడ్డి మాటలు వింటే గోబెల్స్ ఆత్మహత్య చేసుకుంటారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్ గోబెల్స్‌ను మించిపోయారు. జైపాల్‌రెడ్డికి ఉన్న మంచిపేరును తన ఖాతాలో వేసుకోవాలని రేవంత్ ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి..నాడు నోట్ల కట్టలతో దొరికినట్టు..నేడు బనకచర్ల విషయంలో దొరికిపోయారు. రేవంత్‌రెడ్డి కుర్చీలో ఐదేళ్లు ఉండాలని మేము కోరుతున్నాం. కానీ, ఆయనన్ను ఎప్పుడు పీకేస్తారో తెలియదు. ఎవరెవరు రెచ్చిపోతున్నారో వాళ్ల సంగతి మేం చూసుకుంటాం'అని జగదీశ్‌రెడ్డి అన్నారు.

# చిలుకు స్వామి గారికి గౌరవ డాక్టర్ ప్రధానం చేసిన హెచ్ ఎస్ సి ఇంటర్నేషనల్ తియాలజికల్ యూనివర్సిటీ




నాచారం జూలై 27(వాయిస్ టుడే):గోవాలో రాయల్ సక్సెస్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు నిర్వహించిన డ్రీమ్ అచీవ్మెంట్ 2025 అవార్డు కార్యక్రమంలో డా.ఆనంద్ , ప్రో డా మురళి మోహన్, ప్రో . కిరణ్ కుమార్గారు, ప్రో. పవన్ కుమార్ చిలుకు స్వామికి సోషల్ సర్వీస్ సేవలు గుర్తించి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ప్రస్తుతం చిలుకు స్వామి సౌత్ రైల్వే ఎంప్లాయ్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సికింద్రాబాద్ కి ప్రెసిడెంట్ గా ఉన్నారు. గతంలో తన సొంత గ్రామమైన శారాజిపేట గ్రామం ఆలేరు మండలం యాదద్రి లో మిత్ర యువజన సేవా సంఘం స్థాపించి దాని ద్వారా ఎయిడ్స్ పైన అవగాహన సదస్సులు మరియు గ్రామం మండలంలో జిల్లా స్థాయిలో శ్రమదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, విద్య పైన, ఆరోగ్యం పైన అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

స్వామి యాదమ్మ యాదగిరి లకు పేదరికంలో జన్మించి ఎంతో కష్టపడి ఉస్మానియా యూనివర్సిటీలో ఎం. కామ్ కామర్స్ చేసారు తెలంగాణ ఉద్యమం మరియు మాదిగ విద్యార్థి ఫెడరేషన్ లో యూనివర్సిటీలో చాలా కీలకంగా సురుగా పనిచేసారు అనంతరం పీ హెచ్ డి కామర్స్లో జాయిన్ అయిన తర్వాత కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో రైల్వేలో ట్రాక్ మెన్ గా ఉద్యోగం వచ్చాక పీ హెచ్ డి ని వదిలేసి ఉద్యోగంలో చేరాకా ఎంతో క్రమశిక్షణతో నిబద్ధతతో వృత్తిని నిర్వహిస్తూ నాటి నుండి నేటి వరకు రైల్వేలో ఎంతో కష్టపడి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేసి అంచలంచలుగా సౌత్ ఇండియా రైల్వే ఎంప్లాయ్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ కి ప్రెసిడెంట్ గా ఎన్నికలలో నిలబడి గెలిచారు తనతో పాటు పనిచేసే ఉద్యోగులకు ఆరోగ్యం వారి పిల్లలకు విద్య కోసం అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించారు ఇవన్నీ సేవా కార్యక్రమాలు హెచ్ ఎస్ సి యూ ఇంటర్నేషనల్ వారు గుర్తించి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. అనంతరం స్వామి మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగడప కాకుండా తను వచ్చిన స్థానాన్ని మర్చిపోకుండా గుర్తుపెట్టుకుని సమాజంలో ప్రతి ఒక్కరూ వారి వారికి తోచినంతగా నా సేవా సహాయ కార్యక్రమాలు చేస్తూ ఒకరికి ఒకరు సహకారం అందించుకుంటూ ముందుకెళ్లాలని హెచ్ ఎస్ సి యూ వారు నా సేవా కార్యక్రమాలు గుర్తించి నాకు సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్ ను ఇచ్చి ఇంకా పెద్ద బాధ్యతలు పెంచారు అని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ రాయల్ సక్సెస్ బుక్ ఆఫ్ రికార్డు డా.హారిక కి, హెచ్ ఎస్ సి యూ డా.ఆనంద్ కి నా నా కుటుంబ సభ్యులకు నా శారాజిపేట గ్రామ ప్రజలకు నా రైల్వే సహచర మిత్రులకు నా ఆత్మీయులు అందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతిపత్రం అందజేసిన బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

కుత్బుల్లాపూర్ జులై 27( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి గాజులరామారం, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. బాలయ్య నగర్ లో కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి బాలయ్య నగర్ రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సిహెచ్ మల్లేష్, రాజు, బాబురావు పాల్గొన్నారు.



## హరిహర వీరమల్లు సినిమా ఘనవిజయం

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రంగా థియేటర్‌లో సంబరాలు

కుత్బుల్లాపూర్ జులై 27(వాయిస్ టుడే) :జనసేన పార్టీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రంగా థియేటర్ లో హరిహర వీరమల్లు సినిమా ఘనవిజయం సాధించి నందుకు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ నాయకులు బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఎన్నో సినిమాలు వచ్చాయి సక్సస్ అయి 100 రోజుల పండుగ చేసుకున్నారు కానీ ఇలాంటి పండగ మాత్రం ఏనాడు చేసినా దాఖలు లేవు పవన్ కళ్యాణ్ సినిమా హరి హర వీర మల్లు ఘనవిజయం జనసేన అభిమానులు సినిమా థియేటర్లో అభిమానుల నడుమ కేక్ కట్ చేసి.సినిమాకు వచ్చినవారికి అన్నదానం చేయడం.థియేటర్లో పని చేసే కార్మికులకు సన్మానం చేశారు.ఇది ఒక మరువలేని మరచిపోని విషయం అక్కడికి వచ్చిన అభిమానులు జనసేన అధ్యక్షుడు నందగిరి సతీష్ నీ వారి టీం నీ అభినందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నందగిరి సతీష్ మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ నటించిన చారిత్రాత్మక చిత్రం హరి హర వీరమల్లు సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా షాపూర్ నగర్ లోని రంగా థియేటర్లో జనసేన పార్టీ స్థానిక నియోజకవర్గం ఇంచార్జ్ నందగిరి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో ముఖ్య అతిధులుగా సీనియర్ నాయకులు బొర్రా వెంకట అప్పారావు పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది.మన ఆనందంతో ఎగరేసిన కాగితాలు మరొకరికి ఇబ్బంది కలగ కూడదు అని థియేటర్లో క్లినింగ్ పని చేసే మహిళ సిబ్బందికి చీరలు పంపిణి చేసి, ప్రేక్షకులకు అభిమానులకు అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మి సకలబత్తుల, రమ్య, సంతోషి, నాయకులు శివ కార్తీక్, జీవన్, నాగరాజు, దుర్గా ప్రసాద్, శశిధర్, రమేష్, వెంకటేష్, పవన్, రాజు, సాయి, కృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.

## చెంగిచెర్లలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి కొండ పోచమ్మ బోనాల ఉత్సవాలు

### 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు



నాచారం జూలై 27(వాయిస్ టుడే):చెంగిచెర్ల లో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి కొండ పోచమ్మ బోనాల ఉత్సవాలు 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఆదివారం తెల్లవారు జామున కుటుంబ సమేతంగా బింగి భాగ్యమ్మ జంగయ్య యాదవ్ యోగేష్ యాదవ్ పోచమ్మ తల్లి కొండ పోచమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.. భారీ ఎత్తున చెంగిచెర్ల గ్రామ మహిళలు అమ్మవారికి బోనం ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో మహిళలు బోనాలతో అమ్మవారి దేవాలయంలో పోచమ్మ తల్లి కొండపోచమ్మ అమ్మవార్లకు నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించుకున్నారు. బింగి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని చెంగిచెర్ల గ్రామం అన్ని విధాల ఆదుకుంటానని ఆయన అన్నారు. గ్రామ ప్రజలు తొట్టెల ఊరేగింపు అమ్మవారికి సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటకూర వజ్రేష్ యాదవ్, అజయ్ యాదవ్, చెంగిచెర్ల బి జె వై టీం గ్రామం ప్రజలు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం...



శేరిలింగంపల్లి, జూలై 27 (వాయిస్ టుడే): జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, మియాపూర్ లోని గ్రేస్ అనాధాశ్రమంలో,మాత పితృ సమానులైన వృద్ధులకు అల్పాహారం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ కన్వీనర్ తాడబోయిన రామస్వామి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జూలై 4వ ఆదివారం రోజున జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందని అన్నారు. సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని.. తల్లి, తండ్రి, గురువులు దైవ సమానులని ఆయన గుర్తు చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కొంతమంది పిల్లలు బిజీ లైఫ్ అంటూ పట్టించుకోవడం లేదని, అనారోగ్య బారిన పడ్డ కూడా వారిని పట్టించుకునే ఇష్టం, సమయం లేనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన మనసులోని బాధను వ్యక్తం చేశారు. తమ పిల్లలకు ఇన్ఫెక్షన్లు సోకుతాయని అనారోగ్యంగా ఉన్న తల్లిదండ్రులను అనాధాశ్రమ పాలు చేస్తున్నారని, చిన్నతనం నుండి పెంచి, పోషించి, మంచి విద్యను అందించి తమ జీవితాన్ని త్యాగం చేసి ఉన్నత స్థానాల్లో ఉంచిన తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అనాధలుగా చేయడం సరికాదని ఆయన భావాలను పంచుకున్నాడు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లల కోసం ప్రభుత్వం కఠినతర చట్టాలను అమలు చేసి వీరిపై కఠినంగా వ్యవహరించాలని రామస్వామి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ, పాలం శ్రీను,మల్లేశ్వర రావు, బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు బోనాల పండగ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగ్రామమైన బాచుపల్లి శ్రీ శ్రీ పోచమ్మ శ్రీ శ్రీ రధమ్మా అమ్మవార్ల బోనాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖః సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన రాష్ట్ర చిప్ విప్,శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియోని ప్రారంభించిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జులై 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ – సరిగూడెం మార్గంలో ఓఆర్ఆర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియోని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలను అందించి వారి నుండి మన్నన్ననలు పొందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, మరియు స్థానిక నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు..



## మగ్దూం నగర్ రేణుక ఎల్లమ్మ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ జులై 27(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూం నగర్.లో శ్రీ శ్రీ మల్లన్న ఆలయంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. గూడ సంతోష్ . నర్సింగ్. ప్రేమ్. ఆలయ కమిటీ సభ్యులు, సుజిత్ కుమార్. కిషన్. భాస్కర్. ఎలంధర్. సురేష్. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారిన ఎస్.ఎల్.ఎన్ బేకరీ

### ఇష్టానుసారంగా రోడ్లపై వాహనాలు పార్క్ చేస్తున్న కస్టమర్లు..

### టైంపాస్ గాళ్ళకి అడ్డాగా మారిన ఎస్.ఎల్.ఎన్ బేకరీ..



శేరిలింగంపల్లి, జులై 27 (వాయిస్ టుడే): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ యం.ఐ.జి కాలనీ లోని ఎస్.ఎల్.ఎన్ బేకరీ స్థానికులకు, వాహనదారులకు బేజారు గా మారింది. బేకరీ కి వచ్చే కస్టమర్లు ద్విచక్ర వాహనాలు, కార్లు ఇష్టానుసారంగా పార్క్ చేయడం కారణంగా ట్రాఫిక్ జామ్ తో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. బేకరీ ఐటమ్స్, చాయ్ పాయింట్, పానీ పూరి, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, ఫ్రూట్ జ్యూస్, కొబ్బరి బోండాలు ఇలా అన్ని ఒకే చోట అమ్మకాలు జరుపుతుండడం తో ఈ ప్రాంతం రద్దీ గా మారింది. దీనికి తోడుగా కొంతమంది టైంపాస్ గాళ్లు ఎస్.ఎల్.ఎన్ బేకరీ ని అడ్డాగా ఎంచుకుని కాలక్షేపం చెస్తున్నారు. చీకటి పడ్డాక కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటి యజమానులు, వ్యాపారస్తులు ఇవేవీ పట్టించుకోకుండా, వ్యాపారంలో వచ్చే లాభాలతో, రెంట్ల పై వచ్చే డబ్బుతో ఇంటి యజమానులు సంతోషంగా ఉన్నారు కానీ, ఇబ్బందులు పడుతున్న ప్రజల సంగతి ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యం గా సాయంత్రం స్కూల్, కాలేజీ విద్యార్థులు, జనరల్ షిఫ్ట్ ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లే బీ.హెచ్.ఈ.ఎల్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి ఇబ్బందులు భవిష్యత్తులో తలెత్తకుండా చుడాలని, సంబంధిత అధికారులు వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ప్రజలను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, జులై 27(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ లోని హేమ దుర్గా పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కంఠంలో భాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఇది ఆనాదిగా కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం ఈ కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ ఏకంగా ఉండి చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి అన్ని విషయాలను ప్రజలకు చేరవేయాలని, ప్రజలను సంఘటితం చేయాలని ప్రజలు అంతా ఏకవంతంగా ముందుకు సాగాలని అన్నారు. భారతదేశం అంతా కూడా ఏకధాటిగా కలిసిమెలిసి ఉండాలి. కులమత వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలు అన్ని మాతాలు అన్ని ప్రాంతాలు మమేకమై దేశమంతా ఏకమై ముందుకు సాగాలని నాటి కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన దాన్ని దృష్టి పెట్టుకొని ఈనాటి వరకు సేవాదళ్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అజెండా పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రతి అభిమాని ప్రతి నాయకుడు పేద ప్రజలకు అండగా ఉండాలని మన దేశంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవ దళ్ టిపిసి జనరల్ సెక్రెటరీ డిస్టిక్ ఇంచార్జ్ ఎండి వాజిద్ పాషా, సేవాలాల్ స్టేట్ సెక్రటరీ జే.మధు, సేవాదళ్ స్టేట్ సెక్రటరీ బొట్టు .శ్రీను, సేవాదళ్ నాయకులు అంజిద్ అలీ, ఎండి యూసఫ్ పాషా, గౌస్ భాయ్, సడత్ అక్రమ్ భాయ్, మరియు జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఏ ఏం సి వైస్ చైర్మన్ ప్రకాష్, బీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, ఏఎంసి కూకట్పల్లి మార్కెట్ డైరెక్టర్ అయాజ్, ఏఎంసీ బోయిన్పల్లి మార్కెట్ డైరెక్టర్ అస్లాం, కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి సలీం, శివ చౌదరి, నయీం, సాయిరాం, రమణ, శ్రావణ్, వాసు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఏం సంధ్య , సాయి తులసి తదితరులు పాల్గొన్నారు.



## సివిల్స్ కు సెలెక్ట్ అయ్యే విధంగా తెలుగు పాఠ్య ప్రణాళిక రూపొందించి, అమలుకు ప్రయత్నిస్తాం

### ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం....

### వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాశరథి - సినారెల సాహిత్య సమాలోచన సదస్సు....

సికింద్రాబాద్, జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): యూపీఎస్సీ వాళ్లు నిర్వహించే సివిల్ సర్వీస్ లో కూడా తెలుగును ప్రత్యేకంగా తీసుకొని సివిల్స్ కు సెలెక్ట్ అయ్యే విధంగా పాఠ్య ప్రణాళి సిద్ధ పరిచి అమలు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం చెప్పారు. ఆదివారం విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా చైతన్య సమితి, తెలుగు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రామకృష్ణ చంద్రమౌళి అధ్యక్షత న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లావూరి విజయ సదస్సు సంచాలకులుగా దాశరథి సినారెల సాహిత్య సమాలోచన అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య పురుషోత్తం, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె. ప్రభు, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగేశ్వరం శంకరం లు హాజరై మాట్లాడారు. ఇద్దరు తెలంగాణ మహాకవుల గురించి సదస్సును ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని, ఈ సదస్సులకు ఉన్నత విద్యా మండలి ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. సాహిత్య అకాడమీ ప్రతిరోజు తెలంగాణ సాహిత్యం మీద సభలు, సమావేశాలు నిర్వహిస్తూ పుస్తక ప్రచురణలకు తోడ్పడుతుందని, దాశరథి శతజయంతి సందర్భంగా తెలుగు భాషా చైతన్య సమితితో కలిసి 36 వారాలు నిర్విఘ్నంగా ఆన్లైన్ సమావేశాలు నిర్వహించామని, భవిష్యత్తులో ఇతర కళాశాలలో, యూనివర్సిటీ లలో నిర్వహిస్తామని అన్నారు. దాశరథి ఆవేశంతో, సి. నారాయణరెడ్డి సమన్వయం తో ముందుకు వెళ్లారని, వీరితోపాటు సురవరం ప్రతాపరెడ్డి వట్టికోట ఆళ్వారు స్వామి కాళోజి నారాయణరావులు తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతిలో పరిరక్షణలో భాగమయ్యారని అన్నారు. అనంతరం ఈ సభలో పాల్గొన్న కవులను సన్మానించారు. 26 మంది సినారే, దాశరథిల సాహిత్యం పై పత్ర సమర్పణ చేశారు. జరిగిన కవి సమ్మేళనంలో 50 మంది పాల్గొన్న కవులు తమ కవితల్ని పఠించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.విజయ, రామకృష్ణ చంద్రమౌళి, గంటా మనోహర్ రెడ్డి,అర్ధచంద్ర ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, డా. రమాదేవి, డాక్టర్ వి కళ్యాణి, డాక్టర్ ఎడ్ల కల్లేష్, డాక్టర్ జయప్రకాష్, నక్క శ్రీనివాస్ యాదవ్, సీరం దాస్ శ్రీనివాస్ ,ప్రజ్ఞా రాజు,బడేసాబ్, డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, రాధా కుసుమ, పాలడుగు సరోజినీ దేవి, దాసోజు పద్మావతి, ఉరిమిళ్ళ సునంద తదితరులు పాల్గొన్నారు.



## మానవతా సేవలో ట్రాఫిక్ పోలీసులు, గుర్తించి సత్కరించిన అధికారులు

సికింద్రాబాద్, జులై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మానవత దృక్పథంతో చేసిన సేవలు గుర్తించిన అధికారులు వారిని సత్కరించారు వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం సాయంత్రం సుమారు 19:30 గంటల ప్రాంతంలో ఘస్మండి ఎక్స్ రోడ్స్ వద్ద ఒక కారుకు అకస్మాత్తుగా టైరు పంక్చర్ అయ్యింది. అప్పుడు కుండపోత వర్షం పడుతుండగా, ఆ కుటుంబం ఆపదలో చిక్కుకుంది. ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ఉన్న ఇద్దరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మహంకాళి అధికారులు జకీర్‌ఉద్దీన్, నవీన్ ఏఆర్పిసి లు వెంటనే స్పందించి, వర్షాన్ని సైతం పట్టించుకోకుండా ఆ కుటుంబానికి సహాయంగా నిలిచారు. వారు స్వయంగా టైరు మార్చి ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా పరిస్థితిని నియంత్రించారు. వారు చేసిన ఈ సేవ కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా మానవత్వంతో కూడిన స్పందన. వీరి నిస్వార్థ సేవను గౌరవిస్తూ, ట్రాఫిక్-%×%, నార్త్ జోన్ ఎసిపి జి. శంకర్ రాజు, ఆర్ ఎస్ ఐ మహేశ్, ట్రాఫిక్ పీఎస్ మహంకాళి పోలీస్ సిబ్బంది సమక్షంలో వీరిని సత్కరించారు. వీరి ధైర్యవంతమైన, బాధ్యతాయుతమైన చర్యలు నిజంగా ప్రతి అధికారికి ప్రేరణగా నిలుస్తాయన్నారు. వీరి పేర్లు గుడ్ సమారిటన్ అవార్డు కి ప్రతిపాదించబడుతున్నాయనీ, ఇది వారి సేవా భావనకు మంచి గుర్తింపుగా నిలుస్తుందన్నారు.






## యువకులు గౌరవంగా జీవించే సమాజం రావాలి: మాడభూషి శ్రీధర్

సికింద్రాబాద్, జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): యువకులు ఆత్మగౌరవంతో జీవించగలిగే సామాజిక ఆర్థిక పరిస్థితులు గల సమాజం రావాలని మాడభూషి శ్రీధర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్లో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్ ప్రారంభమైంది. పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ ప్రదీప్ జెండా ఆవిష్కరణ చేసి జనరల్ కౌన్సిల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాడభూషి శ్రీధర్, గుమ్మడి నరసయ్యలు హాజరై మాట్లాడారు. యువకులు కనీస అవసరాలు కూడా తీరలేని పనులలో నలిగిపోతూ, ఆత్మగౌరవంతో వ్యవహరించలేని సామాజిక పరిస్థితులు పెరిగిపోతున్నాయని వాపోయారు. మద్యం, మత్తు, మూఢనమ్మకాల వంటి విషయ వలయాలు యువతను పక్కదారి పట్టిస్తున్నాయని వీటన్నిటిని ఛేదించి యువకులు సమాజం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు, యువకులు అనేక సమస్యలతో బ్రతుకు లీడుస్తున్నారని, ఈ సమస్యల కోసం ఆలోచించి పరిష్కారం కోసం ప్రయత్నం చేసే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ఆ దిశగా ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ కృషి చేయాలని ఆకాంక్షించారు. సి.పి.ఐ (ఎం. ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. హన్మేష్ మాట్లాడుతూ.. అనేక సామాజిక రుగ్మతలు సమాజాన్ని, యువతను పట్టి పీడిస్తున్నాయని, వీటికి వ్యతిరేకంగా యువకులు క్రియాశీలకంగా పోరాటాలలో భాగస్వామ్యం కావలసిన అవసరం ఉందన్నారు. టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్. ఎల్ పద్మ, ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు డి. స్వరూపలు మాట్లాడుతూ..యువకులు సమాజం గురించి, సమాజంలోని అసమానతలుగురించి, వాటి వెనక ఉన్న రాజకీయాల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అజయ్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్, ఎం. వి. రాకేష్, సహాయ కార్యదర్శిలు ఎం.రవికుమార్, ఈశ్వర్, కోశాధికారి బుచ్చిరాజు, రాష్ట్ర కమిటీ నాయకులు కె. రామకృష్ణ, ప్రేమ్ సింగ్, దేవ, పెద్దింటి రామక్రిష్ణ, బి. ఎస్ కృష్ణ, సిద్దు, నవీన్, అనీష్, పాల్గొన్నారు.

## ఉస్మాన్ నగర్‌లో ఘనంగా గాలి పోచమ్మ అమ్మవారి 8వ వార్షికోత్సవం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ గ్రామంలో వెలసిన గాలి పోచమ్మ అమ్మవారి ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యశ్యామ్ రావు ఆధ్వర్యంలో ఆదివారం బోనాలు, పలారం బండి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పించి, ఆమె ఆశీస్సులు పొందారు. శ్యామ్ రావు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో గాలి పోచమ్మ జాతర ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు అమ్మవారి చల్లని దయతో సుభిక్షంగా, అష్టైశ్వర్యాలతో, దినదినాభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలికుమార్ బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు ప్రథమ కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి ద్వితీయ వర్ధంతి

పటాన్ చెరు : పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జిఎంఆర్ అభిమాని ఎస్.కె పంతులు జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని.. నివాళులు అర్పించిన గూడెం కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు. అనంతరం వర్తకులకు, రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారులు గూడెం విక్రం రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులు, జిఎంఆర్ యువసేన సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీని అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలి

## ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్, జులై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): బిసి లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో బిసి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీని అమలు చేయకుండా బిసి లను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. పారదర్శకత లేకుండా కులగణన చేపట్టి హడావుడి గా అసెంబ్లీలో బిల్లును చేసి రాష్ట్రపతికి ఆమోదం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పంపిందని, బిల్లును ఆమోదించడం కాదు...చట్టబద్ధత కల్పించాలని తాము ఆనాడే కోరామని తెలిపారు. గత ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ లు బిల్లులు ఆమోదించి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందని, ఈ విషయం ప్రభుత్వానికి తెలిసినా ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని విమర్శించారు. రోజుకో మాట పూటకో ముచ్చట అన్న ట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక డ్రామాలు ఆడుతూ ఇచ్చిన హామీ నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా తదితర రాష్ట్రాలలో బిల్లులు తీసుకొచ్చిన న్యాయస్థానాలు కొట్టేశాయని వివరించారు. ఇప్5ఆర్డినెన్స్ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, బిల్లు తీసుకొచ్చిన అంశానికి సంబంధించి ఆర్డినెన్స్ తీసుకురావడం చట్టవిరుద్ధమని మేధావి వర్గాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి 9 వ షెడ్యూల్ లో చేర్చే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ఎవరైనా కోర్టుకు వెళితే బి ఆర్ ఎస్ పార్టీని బాధ్యులను చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్, నాయకులు భారీ అశోక్ యాదవ్, రమేష్, లింగ స్వామి, అభిలాష్, నరేష్ ఉన్నారు.

# కులం ప్రకృతికి విరుద్ధమైన ఒక వికృత వ్యవస్థ...

### సుద్దాల అశోక్ తేజ....

### ఊరి చివరి మనిషి పుస్తకావిష్కరణ....




సికింద్రాబాద్, జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): కులం ప్రకృతికి విరుద్ధమైన ఒక వికృత వ్యవస్థ అని, ఏ దిక్కుకు తిరిగిన దారికి అడ్డంగా నిలబడే పెనుభూతం కుల వ్యవస్థ అని, దీన్ని నాశనం చేయకుండా ఏమీ సాధించలేమని జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దియా పబ్లికేషన్స్ అధ్వర్యంలో టిపిఎస్కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఊరి చివరి మనిషి పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించిన మాట్లాడారు. ఇది జె. రాములు అనే ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన ఓ పోలీసు ఆఫీసర్ ఆత్మకథ, కులం కారణంగా పుట్టినప్పటి నుండి ఎన్నో ఛాలెంజ్స్ ని ఎదుర్కొంటూ, భవిష్యత్తుపై ఎన్నో కలలు కంటూ పెరిగిన వ్యక్తి అని, అనుకోకుండా ఓ రోజు కాలేజీలో జరిగిన ఓ సంఘటన మూలంగా అనుకున్న లక్ష్యాన్ని, కన్న కలని సాకారం చేసుకోలేక తప్పనిసరి పరిస్థితిలో పోలీస్ డిపార్ట్మెంట్ లో జాయిన్ అయిన ఓ వ్యక్తి జీవిత కథ ఇది అని, కులం కారణంగా అటు సమాజం నుండి, ఇటు తన పై అధికారుల నుండి ఎన్నో అవమానల్ని ఎదురుకుంటున్నప్పటికీ, నిజాయితీగా వున్న పాపానికి ఎన్నోసార్లు సస్పెండ్ అవుతూ కూడా ఎక్కడ ధైర్యాన్ని కోల్పోక, తన స్వాభిమానాన్ని తాకట్టు పెట్టకుండా, ఎవరికీ బెదరక, ఏ ఒత్తిడికీ లొంగకుండా నిక్కచ్చిగా నిలబడటమే కాకుండా, ఒకప్పుడు ముంబై మహానగరాన్ని గడగడాలడించిన మాఫియా డాన్ దావుద్ ఇబ్రహీం మొదలూ ది మోస్ట్ వాంటెడ్ గోల్డ్ స్మాగ్లర్ ఆజి మస్తాన్ వరకూ అందరినీ ఎదుర్కొని తన సత్తా చూపించి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పార్చుకొన్న వ్యక్తి కథ ఇది అన్నారు. ప్రాణాలకి తెగించి, ఎన్నో కేసుల్ని చేధించిన వ్యక్తి తన పదవి విరమణ అనంతరం కుటుంబం నుండి ఎటువంటి ఇబ్బందుల్ని ఎదుర్కొన్నాడో చర్చించిన జీవిత కథ ఇది. రాములు తన 75 వ పుట్టినరోజు సందర్భంగా తన ఆత్మకథను డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించాలని భావించాడు. ఇది 75 ఏళ్ల క్రితం పుట్టిన ఓ దళితుడి జీవిత కథ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను దాటలేక అవమానాలు ఆరోపణలు నిందలు మానసిక వేదనలు అడుగడుగునా అగుపిస్తాయి లంచగొండితనం అవినీతి, అశ్రీతపక్షపాతం ఆవహించుకున్న ఈ సందర్భంలో నిజాయితీకి నిలువెత్తుగా అధికారిగా రాములు మనకు కనపడతాడనీ, ఇది ఒక ఒడవని కథ ఇది ఒడవని ముచ్చట ఈ కథకు అప్పుడు నిషేధమే ఇప్పుడు నిషేధమే రాములు వ్యక్తి గత జీవితం కాదు ఈ వ్యవస్థలోని ప్రతి దళితుడు జీవితం కళ్ళ ముందు ఉంచిన పుస్తకం ఈ 'ఊరి చివరి మనిషి' అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక సమీక్ష విజ్ఞాన దర్శిని టి రమేష్, ప్రముఖ రచయిత డేవిడ్, గడ్డం సదానందం పుస్తకం రచయిత దియా విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా తేజశ్రీ



చేవెళ్ల... జూలై 27(వాయిస్ టుడే)చేవెళ్ల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా తేజశ్రీ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై తేజశ్రీ సోమవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా ఎస్సై తేజశ్రీ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## మరకత లింగేశ్వరుడి సేవలో రిటైర్డ్ ఎస్పీ సుంకర సత్యనారాయణ



చేవెళ్ల... జూలై 27(వాయిస్ టుడే)శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం అన్నదాన షెడ్డు దాత, రిటైర్డ్ ఎస్పీ సుంకర సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి మాజీ అడిషనల్ ఎస్పీని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కమిటీ సభ్యులు హనుమంతు, గోపాల్, యాదయ్య పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఇస్నాపూర్ బీరప్ప దేవాలయం నిర్మాణానికి 10 లక్షల రూపాయల విరాళం అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి .

### ఘనంగా బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం..

పటాన్చెరు : మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవాటు చేసుకోవాలని.. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు నిరంతరం సంపూర్ణ సహకార అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే జి ఎం ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా పది లక్షల రూపాయల విరాళం అందించామని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 200లకు పైగా దేవాలయాలు నిర్మించడంతోపాటు ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. నూతన దేవాలయాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

### రాజ్యాంగంలోని విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హక్కులను అనుభవించలేరు

### 'హెచ్ ఎన్ ఎస్ చికిత్సాలయ్' ప్రారంభోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




హైదరాబాద్, జూలై 27: సమాజాన్ని అభివృద్ధి చేయడం సమాజంలోని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అందులో భాగంగా వివిధ వర్గాల సంఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఎవరి శక్తి మేరకు వారు సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్.ఎన్.ఎస్ ) వారి సభ్యులతో పాటు పేదలకు కనీస చార్జీలతో వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సిక్ విల్లెజ్ లో హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్ ఎన్.ఎస్) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్'ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, హెచ్.ఎన్.ఎస్ అధ్యక్షులు పదమ్ జైన్, సలహాదారులు రామ్ గోయల్, హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్, సికింద్రాబాద్ కంటోన్ బోర్డ్ సభ్యురాలు బి.నర్మద మల్లిఖార్జున్ తదితరులు ప్రసంగించారు. సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ సమాజం లేకుండా మనుషుల మనుగడ అసాధ్యమని, సమాజం శక్తివంతంగా ఉంటేనే ప్రజలు శక్తివంతంగా ఉంటారన్నారు. దేశ ప్రగతికి వైద్య సేవలు పునాది లాంటివని, కులం, మతం, ప్రాంతం, భాష అనే బేధాలు లేకుండా వైద్య సేవలు ప్రజలందరికీ అందాలన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజలందరికీ హక్కులు, విధులు ఉంటాయని, కానీ సమాజంలోని కొంత మంది తాము నిర్వర్తించే విధులను విస్మరిస్తూ హక్కులను మాత్రమే అడుగుతున్నారన్నారు. ప్రజలు సమాజంలో తమ విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హక్కులను అనుభవించలేరని గవర్నర్ స్పష్టం చేశారు. సమాజంలో అత్యవసరమైన వైద్య సేవలను అందించడంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ లాంటి స్వచ్ఛంధ సేవా సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, అందు కోసం రాజ్ భవన్ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని గవర్నర్ చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ మాట్లాడుతూ చికిత్సాలయ్ హెచ్.ఎన్.ఎస్ సోసైటీ సభ్యులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి కనీస చార్జీలతో వైద్య సేవలు, వైద్య పరీక్షలను అందించచనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ఎం.ఆర్.ఐ తదితర ఆధునాతన వైద్య పరీక్షలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డుదారులకు తమ చికిత్సాలయ్ ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్ మాట్లాడుతూ భవిష్యత్లో చికిత్సాలయ్ లో మరిన్ని వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. హెచ్.ఎన్.ఎస్ ఆసుపత్రిలో నిర్వహించే వైద్య పరీక్షలను కార్పొరేట్ ఆసుపత్రులు కూడా గుర్తించి ధృవీకరించే విధంగా, వివిధ రకాల ఉద్యోగులకు ఉండే బీమా కార్డుదారులకు కూడా అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ ప్రధాన కార్యదర్శి దీపక్ బింద్రాజ్ ఉపాధ్యక్షులు సుశీల్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సందీప్ మిట్టల్, కోశాధికారి నారాయణ్ చౌదరి, హర్యాణా సేవా సంఘం అధ్యక్షులు రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలు, ట్రస్టీలను గవర్నర్ ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యం వదిలి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్షిప్పు, ఫీజు బకాయిలు విడుదల చేయాలి

### రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



సికింద్రాబాద్, జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడే పథకం స్కాలర్షిప్పు, ఫీజు బకాయిల పథకమని, లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం స్కాలర్షిప్పు, ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద విద్యార్థి నాయకులు జిల్లపల్లి అంజి, నీల వెంకటేష్ అధ్యక్షతన బీసీ, ఎస్టీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు బకాయలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య హాజరై మద్దతు తెలుపుతూ మాట్లాడారు. అనేక పథకాల కై లక్షల కోట్లు అప్పు తెస్తున్న ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలో 20 రూపాయలు కూడా ఈ పథకానికి చెల్లించలేదన్నారు. ఈ పథకం అమలుకై ఏటా నాలుగు శాఖల ద్వారా ఐదు వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఒక రూపాయి కూడా విడుదల చేయకుండా లాప్ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుందని వీటిని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పక్కనే గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా 3000 కోట్లు విడుదల చేశారని అమ్మ దీవెన పథకం కింద 14 వేల కోట్లు కేటాయించి విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చారని కానీ మన రాష్ట్రంలో ఫీజులు స్కాలర్షిప్ల విడుదల చేయకుండా విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అంధకారంలోకి నెట్టు వేయబడుతుందన్నారు. ఈ స్కీన్ పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీల పిల్లలు మెడిసిన్, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీలు చదువుతున్నారని సమాజంలో గుణాత్మకమైన మార్పు ప్రారంభమైందని, చైల్డ్ లేబర్ అరికట్టబడిందని, ప్రతి ఒక్కరు ఉన్నత విద్య చదువుకుంటున్నారని, ఈ గుణాత్మకమైన మార్పును ఆహ్వానించేది పోయి ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాలు పాలవుతున్నారనీ అన్నారు. ఫీజులను కట్టాలని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఉద్యోగాలు వచ్చిన వారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని, సర్టిఫికెట్లు తీసుకోలేని వారు ఉద్యోగాలు కోల్పోతున్నారని, విదేశాలకు చదువుకోవడానికి వెళ్లాలనుకున్నవారు సర్టిఫికెట్లు లేక వెళ్ళలేకపోతున్నారని అన్నారు. కాలేజీ యజమాన్యాల కష్టాలు కూడా చెప్పతరం కాదన్నారు. భవనాలు అద్దె కట్టడం లేదని, కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలలు తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారని, జీతాలు రాక వారి కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

**100 బీసీ కాలేజీ హాస్టల్‌లు మంజూరు చేయాలి...**

బీసీ విద్యార్థులకు హాస్టల్లో సరిపడా సీట్లు లేక, విద్యార్థులకు సీట్లు దొరక్క రైల్వే స్టేషన్ల లో, బస్టాండ్ లలో స్నానాలు చేస్తూ రాత్రి అక్కడే పడుకుంటున్నారని, కొంతమంది విద్యార్థులు సీట్లు రాక చదువు మానుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న హాస్టల్లలో విద్యార్థులకు వసతులు, సౌకర్యాలు సరిగా లేక విద్యార్థిని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకుగాను కొత్తగా 100 బీసీ కాలేజ్ హాస్టల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 20% సీట్లు పెంచాలని కోరారు. ప్రభుత్వం ఈ పథకం స్వరూపాన్ని మార్చి ట్రస్ట్ బ్యాంక్ ప్రతిపాదన తెచ్చిందని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని హెచ్చరించారు. ట్రస్ట్ బ్యాంకు పేరు పై ఈ స్కీం ఎత్తివేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్థిక శాఖ కమిషన్ల శాఖగా మారిందనీ, 10 నుండి 15% కమిషన్లకు తీసుకొని కాంట్రాక్టర్ల బిల్లును చెల్లిస్తుందని, 14 లక్షల మంది పేద పిల్లల బిల్లులు చెల్లించడం లేదనీ విమర్శించారు. బిసి విద్యార్థులు ఇంజనీరింగ్ ఉన్నత చదువులు చదువుతుంటే రేవంత్ ప్రభుత్వం ఓర్వలేక పోతుందని విమర్శించారు. బీసీల జపం చేస్తూనే బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్షిప్లను ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం నాయకులు సతీష్, మోడీ రాందేవ్, అనంతయ్య, శివ యాదవ్, నరేష్ గౌడ్, రాజేందర్, ఆశిష్ గౌడ్, బాలయ్య, లతోపాటు పలు హాస్టల్స్ మహిళ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నూతన హాసుపత్రిని ప్రారంభించిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల... జూలై 27(వాయిస్ టుడే)శంకర్ పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రాణః హాస్పిటల్ మరియు సుశ్రుత చిల్డ్రన్స్ & జనరల్ హాస్పిటల్స్ ను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లోనిలిచిన రాములు సార్

తొర్రూరు, జులై 27 వాయిస్ టుడే : వ్యాయామ ఉపాధ్యాయునిగా ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన రాములు సార్ ప్రజల గుండెల్లో నిలిచారని తొర్రూరు మాజీ ఎంపీడీవో, మాజీ మున్సిపల్ కమిషనర్, కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పెద్ద ముప్పారం గ్రామంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ అలువాల విజయ్ కుమార్ తండ్రి రాములు దశదినకర్మ, సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

తొర్రూరు మండలం తో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల అధికారులు ప్రముఖులు రాములు సార్ కు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గుండె బాబు మాట్లాడుతూ ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు. ఉన్న ఒక్క జీవితాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆ కోవకు చెందిన వ్యక్తి రాములు సార్ అని తెలిపారు. ఆయన విలువలతో, క్రమశిక్షణతో జీవితాన్ని గడిపాడని, సంతానాన్ని సమాజం గర్వించే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. రాములు సార్ అకాల మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు అని తెలిపారు. అనంతరం గుండె బాబు కంటాయపాలెం గ్రామంలో గుంటుక శ్రీను మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అస్వస్థతకు గురై చికిత్స పొంది ఇంటికి చేరుకున్న తొర్రూరు మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ ను పరామర్శించారు.




## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

తొర్రూరు జూలై 27 (వాయిస్ టుడే): మానవ మనుగ డకు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ విజయరత్నమాల తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏక్ పేడ్ మాకే నామ్ పేరిట హరితహారం కార్యక్రమం నిర్వహించారు. నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... ప్రతిఒక్కరూ పర్యావరణంపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలన్నారు. మొక్కలను నాటి వాటిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణానికి ఇబ్బంది కలుగకుండా తమవంతుగా నీరు, విద్యుత్ పొదుపు చేయాలని, జ్యూట్ సంచులు వాడాలని సూచించారు. పర్యావరణాన్ని రక్షించే విధంగా కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత మాత్రమే కాకుండా ధర్మం గా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టరాంపూర్ గౌతమి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం



కరీంనగర్, జూలై 27(వాయిస్ టుడే): మాధవ సేవా సమితి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో స్థానిక కట్టరాంపూర్, గౌతమి నగర్‌లోని ఎస్సీ, ఎస్టీ బస్తీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బస్తీలోని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు,అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు.ప్రస్తుతం వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, పరిసరాల పరిశుభ్రతపై స్థానిక నివాసితులకు అవగాహన కల్పించారు.ఈ శిబిరంలో మొత్తం 76 మంది తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు వైద్య బృందం ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సప్తఋషి,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సురేష్, ఈఎన్ టి వైద్యులు డాక్టర్ లిఖిత,డాక్టర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో మాధవ సేవా సమితి అధ్యక్షులు సి ఎ నిరంజన్ చారి,కార్యదర్శి కామరపు ప్రసాద్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, స్వయంసేవక కార్యకర్తలు ముఖ్యపాత్ర వహించారు.

# స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతున్నాం

**నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలకు సరిపడే క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుంది**

**వరంగల్ నగరాన్ని అన్ని విభాగాల్లో ముందుకు తీసుకెళ్లే దిశగా ముఖ్యమంత్రి**

**అండర్-17 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని**




హనుమకొండ, వాయిస్ టుడే: వివిధ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ మహానగరాన్ని ఇప్పుడు క్రీడా రంగంలోనూ ప్రతిష్టాత్మక స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని, ముఖ్యంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం హనుమకొండ ఆఫీసర్స్ క్లబ్ వేదికగా జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ - 2025 ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మూడు రోజులపాటు జరిగిన పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన యువత ప్రతిభకు వేదికలు సిద్ధం చేయడం ప్రభుత్వ బాధ్యత. త్వరలో వరంగల్ నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలకే సరిపడే క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుందని తెలిపారు. క్రీడా పాఠశాల కోసం ప్రభుత్వం సన్నద్ధతతో ముందడుగు వేసిందన్నారు. నూతన భవన నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయని.. తరగతుల ప్రారంభానికి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నాం అని ఎమ్మెల్యే తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిపై, ముఖ్యంగా యువత భవిష్యత్ పై అపారమైన దృష్టి పెట్టి, వరంగల్ నగరాన్ని అన్ని విభాగాల్లో ముందుకు తీసుకెళ్లే దిశగా పలు నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంగా విద్య, వ్యవసాయం, వైద్యం, క్రీడలు అన్నీ సమాన ప్రాధాన్యంతో అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రాంతానికి చెందిన క్రెడాయి ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమరేందర్ కుమారుడు ఐఏఎస్ అధికారి సాయి ఆశ్రిత్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వారిని ఎంతో గర్వంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ మేయర్ పై సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్, జూలై 27(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని కొందరు బి ఆర్ ఎస్ మరియు కాంగ్రెస్ రెండవ శ్రేణి నాయకులు బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ సునీల్ రావుపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారులు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ బీజేపీ డివిజన్ నాయకులు పట్టణ రెండవ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ:26/07/2025 రోజున ఆకుల ఉదయ్ కాంగ్రెస్ నాయకుడు తన ఫేస్ బుక్ ఐడి ఆకుల ఉదయ్ మా నాయకుడిని అసభ్యకర పదజాలంతో దూషిస్తూ తన ఫేస్ బుక్ వేలిచాల రాజేందర్ రావు డీసీసీ నందు వీడియోలు షేర్ చేస్తూ మా నాయకుడిని అవమాన పరిచారు. తేదీ 19/07/2025 రోజున నవాజ్ హుస్సేన్ అను టిఆర్ఎస్ నాయకుడు అతడు మా నాయకుడు మాజీ మేయర్ వై సునీల్ రావుపై అవాస్తవ వీడియోలను తయారు చేసి సోషల్ మీడియా వేదికలుగా ఫేస్ బుక్ నందు తన ఐడి నవాజ్ హుస్సేన్ ఐడితో సునీల్ రావుపై ఉన్న భూకబ్జా,కిడ్నాప్ ఆరోపణలు ఒక్కొక్కటి బయటికి వస్తుండడంతో గ్రౌండ్ లెవల్లో అని హైడింగ్ తో అవాస్తవ వార్తలతో మా నాయకుడిపై వీడియోలను తయారు చేసి మా నాయకుడిపై అసత్య ప్రచారం చేస్తూ ఎన్టీవీ లోగోతో సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.వీరు పై విధంగా చేస్తూ బిజెపి, బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల కార్యకర్తల మధ్య వైవిధ్యాలు సృష్టిస్తున్నారు. కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని బీజేపీ నాయకులు వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పండుగ నాగరాజు, కన్నామల్ల శ్రీనివాస్,ఉయ్యాలా శ్రీనివాస్, రాజప్రభాకర్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల కల సాకారం




ఇల్లందకుంట జూలై 27 (వాయిస్ టుడే): ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లి గ్రామంలో ఆదివారం రోజు దువ్వాటి శ్రీవాణి పెద్దరాజు మరియు దువ్వాటి శ్రీవాణి చిన్నరాజు కు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు ముగ్గు పోసి ప్రారంభించారు మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇల్లందకుంట మండల వ్యాప్తంగా 252 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, ఆ లబ్ధిదారులందరూ చాలా సంతోషంగా ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్నారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపించారని తెలిపారు. ఈ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, కవ్వంపల్లి సత్యనారాయణ కి, నియోజక వర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఇల్లు కట్టలేదని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడుతలో హుజురాబాద్ నియోజకవర్గంలో 3500 ఇళ్లు నిర్మాణం జరుగుతున్నాయని, బేస్ మెంట్ లెవెల్ కు కట్టిన లబ్ధిదారుల కాతాల్లో మొదటి బిల్లు కూడా పడిందని అన్నారు. రెండో విడతకు కూడా ప్రభుత్వం సమాయత్తం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ది కుమార్ , గూడేపు సారంగపాణి, కలాల రాజిరెడ్డి, మర్రి వీరారెడ్డి, మర్రి రాంరెడ్డి, కనుమల్ల సంపత్, కిరణ్ , పెండ్యాల తిరుపతి రెడ్డి, జిల్లెల జలేందర్ రెడ్డి, గురియాల వీరన్న, కల్లెం తిరుపతి రెడ్డి, ఓదేలు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేసేంతవరకు ఉద్యమాలు చేస్తాం...

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



తొర్రూరు జూలై 27 (వాయిస్ టుడే): ఉపాధ్యాయులు, ఉద్యోగులకు శరాఘాతంగా మారిన సిపిఎస్ ను రద్దు చేసేంతవరకు ఉద్యమాల నిర్వహిస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. డివిజన్ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆదివారం వేములపల్లి పాఠశాల హెచ్ఎం సంకెపల్లి ప్రభాకర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పిఆర్ టీ యూ ఉపాధ్యక్షులు, యుపిఎస్ వేములపల్లి పాఠశాల ఇంచార్జి హెచ్ఎం వెంకన్న అధ్యక్షత వహించగా పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మిరియాల సతీష్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథి ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడారు.

పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. ప్రభాకర్ అంకితభావం గల ఉపాధ్యాయుడు అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగి మంచి పేరు సాధించాడని కొనియాడారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించాడని గుర్తు చేశారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే విద్యాశాఖలో ఉపాధ్యాయుల కృషి ముఖ్యమని,అలాంటి విద్యాశాఖలో విద్యార్థులకు సేవలు అందించి శాఖకు పేరు తీసుకురావడంలో ప్రభాకర్ కృషి ఎనలేనిదని కొనియాడారు.

పిఆర్టియూ సంఘం ద్వారా అనేక సౌకర్యాలు కల్పించిన ఘనత దక్కిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా అన్ని ప్రభుత్వాలను ఒప్పించి మెప్పించి సమస్యలు పరిష్కరిస్తున్న ఘనత సంఘానికి దక్కిందన్నారు. ఉపాధ్యాయులకు ఏమి కావాలో ముందుగానే ఊహించి జీవోలు తేవడం పి పీఆర్ టి యూకే సాధ్యమైందన్నారు. పదోన్నతుల ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. సిపిఎస్ ను రద్దు చేయకుంటే పదివేల మంది ఉపాధ్యాయులతో హైదరాబాదులో సెప్టెంబర్ 1న మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న సంకేపల్లి ప్రభాకర్ రెడ్డిని దంతాలపల్లి మండల శాఖ తో పాటుగా తొర్రూరు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద వంగర నెల్లికుదురు నర్సింహుళ పేట మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని ప్రభాకర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు, మండల కార్యవర్గ సభ్యులు దంతాలపల్లి తొర్రూరు పెద్దవంగర మండలాల ఎంఈఓ లు శ్రీదేవి, బుచ్చయ్య, శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 28 జూలై 2025



## మెగా సక్సెస్ అయిన ఉచిత మెగా వైద్య శిబిరం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

కరీంనగర్, జూలై 27(వాయిస్ టుడే): సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ముకరంపురలోని వాణినికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం మెగా సక్సెస్ కావడం పట్ల నరేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.అయిదు వందల మంది పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని అనుభవం గల వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా ఈసిజి,టుడి ఈకోతో పాటు అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలవల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల ముందు జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకున్నవారవుతారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ అన్ని పరీక్షలు బయట చేయించుకోవాలంటే దాదాపు పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని దాదాపు మూడు లక్షల రూపాయల విలువ గల మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు.మెగా సక్సెస్ చేసిన ప్రజలకు సన్ రైజ్ హాస్పిటల్ యాజమాన్యానికి నరేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో సీనియర్ కార్డియాలజిస్ట్ డా.కె కిరణ్ కుమార్, జనరల్ ఫిజీషియన్లు డా.జె సురేష్,సి హెచ్ కార్తీక్,న్యూరో సర్జన్ డా.కె శివ కుమార్,ఆర్థోపెడిక్ డా.కె రవికాంత్, గైనకాలజిస్ట్ డా.ఈ నయని, మార్కెటింగ్ హెడ్ కె ప్రసాద్ సిబ్బంది మరియు మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,ఆర్ష మల్లేశం,కాంగ్రెస్ నాయకులు గడమల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉప అధికారి మరియు జిల్లా వ్యాక్సిన్ పరిపాలన అధికారి అయినా డాక్టర్ చందు నాయక్

ముదిగొండ మండలం జూలై 27 వాయిస్ టుడే : ఆదివారం రోజు డాక్టర్ చందు నాయక్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ పీహెచ్ సి నందు జరుగుతున్న సేవలు, వాక్సిన్, ల్యాబ్, ఫార్మసీ నందు రికార్డ్స్ ని తనిఖీ చేశారు రాబోయే సీజనల్ వ్యాధులు గురించి వైద్య సిబ్బంది కి సమావేశం నిర్వహించారు.అందరూ హెడ్ క్వార్టర్స్ లలో ఉంటూ సమయపాలన పాటించాలన్నారు ఈ క్రింది అంశాలను అందరూ ఫాలో అవ్వాలని ఆదేశించనైనది. ప్రతి రోజూ గృహ సందర్శన చేయాలని, గుర్తించిన ప్రతీ జ్వరం కేసులకు డెంగ్యూ RDT కిట్ పరీక్ష నిర్వహించాలని, పాజిటివ్ వస్తే వెంటనే PHCకి పంపాలని ప్రతీ జ్వరం కేసులను పూర్తిగా తగ్గే వరకు 3నుండి 4రోజుల వరకూ ఫాలో అప్స్ చేయాలని ప్రతీ జ్వరం కేసుకి ఆశా లెవెల్‌లోనే డెంగ్యూ RDT పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతీ రోజు డ్రైడే యాక్టివిటీస్ చేయాలని, పంచాయతీ వారితో సమన్వయం చేసుకోవాలని ఏదైనా గ్రామంలో 4,5 జ్వరం కేసులు నమోదు అయితే అక్కడ వైద్య శిబిరం నిర్వహించాలని సూపర్వైజర్స్ క్షేత్ర స్థాయిలో ప్రతీ రోజూ యాక్టివిటీస్ క్లోజ్ మానిటరింగ్ చేయాలని.... ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా వైద్యాధికారి అరుణాదేవి సీహెచ్ఓ మధుసూదనరావు ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు సూపర్వైజర్ లత,స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి వెంకటరెడ్డి హెచ్ఈఓ తదితరులు పాల్గొన్నారు.




## 2 వేల కిలోల బంగారం అదృశ్యం

దేవనాథన్ యాదవ్ ఆస్తి జాబితాలో 2 వేల కిలోల బంగారం అదృశ్యమైనట్లు మద్రాసు హైకోర్టులో ఆరోపణలు చేశారు.మైలాపూర్‌లో ఉన్న మైలాపూర్ హిందూ పర్మినెంట్ ఫండ్ ఫైనాన్స్ సంస్థలో పెట్టుబడి పెట్టిన వందమందికి పైగా పెట్టుబడిదారుల వద్ద రూ.కోట్లు మోసం చేసినట్లు ఆ సంస్థ డైరెక్టరు దేవనాథన్ యాదవ్ తదితర ఆరుగురిని ఆర్థికనేర విభాగం పోలీసులు అరెస్టు చేశారు.దేవనాథన్ యాదవ్,మరో ఇద్దరు బెయిల్ కోరి మూడోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చింది.బాధితుల తరఫున..దేవనాథన్ యాదవ్‌కు 2 వేల కిలోల బంగారం ఉందని అభియోగ పత్రంలో తెలిపారని,ప్రస్తుతం దాఖలు చేసిన ఆస్తి జాబితాలో ఆ బంగారం అకస్మాత్తుగా అదృశ్యమైందని తెలిపారు.ఆ 2 వేల కిలోల బంగారం ఉంటేనే బాధితులకు వడ్డీతో తిరిగి ఇవ్వగలరని చెప్పారు.విచారణ జరిపిన న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌పై పోలీసులు జవాబివ్వాలని తెలిపి విచారణ ఆగస్టు 1కి వాయిదా వేశారు.

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ (మన్ కి బాత్ )కార్యక్రమం

హుజూర్ నగర్ జులై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆదివారం భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 'మన్ కీ బాత్' కార్యక్రమం 124వ సంచికను జిల్లా సీనియర్ నాయకులు దేనుమకొండ రామరాజు ఇంట్లో స్థానికులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ఈ 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి, ఎక్కడో మారుమూలన గుర్తింపు లేకుండా జీవిస్తున్న లేదా వారు చేస్తున్నటువంటి వృత్తులకు గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. దానిలో భాగంగా ఈరోజు 'మన్ కీ బాత్' లో అంతరిక్ష యానం గురించి మాట్లాడుతూ దేశంలో అంతరిక్షం పై పరిశోధనలు పెరిగాయని అలాగే స్టార్టప్ లు కూడా పెరిగాయని తెలిపారు. అలాగే చేనేత వృత్తి గురించి, క్విట్ ఇండియా ఉద్యమం గురించి మరియు రాబోయే రోజుల్లో జరిగేటటువంటి కార్యక్రమాల గురించి విషదీకరించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు దేనుమకొండ రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు విజయ్, బంటు పుల్లమ్మ, రామిశెట్టి సుజాత, శశికళ, హర్షిని, హనీ శ్రీ మరియు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

హుజూర్ నగర్ జులై 27 ( వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని వందేమాతరం పౌండేషన్ సభ్యులు, ఆయష్ యోగా శిక్షకులు బేతం రామాంజి రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా హుజూర్ నగర్ 28 వార్డులలో మొక్కలు నాటడాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు మాట్లా డుతూ రోజు రోజుకు క్షీణించిపోతున్న పర్యావరణానిన్న కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మీ ఇంటితో పాటు మీ పరిసర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. పుట్టినరోజులు, పెళ్లిరోజుల సందర్భంగా ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటున అందించాలన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా 150 మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భానోత్ ప్రసాద్ , చందా ప్రసాద్, ఓరుగంటి రాజ్యలక్ష్మి , నూకల లక్ష్మీ , మట్టపల్లి రజిత , ఓరుగంటి హైమారాణి , సావిత్రి, జానకి తదితరులు పాల్గొన్నారు.



## ఎత్తిపోతల పథకం నీటి విడుదల

కోదాడ, జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా,మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో జయభారత్ లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటిని లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు రైతులతో కలిసి నీటిని విడుదల చేయడం జరిగింది. అనంతరం లిఫ్ట రైతుల సమావేశము కొక్కిరేణి మాజీ సర్పంచ్ వక్క వంతుల ప్రభాకర్ రావు, అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో లిఫ్ట్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ సాగుకు లిఫ్ట్ నీటిని సద్వినియోగం చేసుకోవాలని అట్లాగే ప్రభుత్వం, అధికారులు లిఫ్టుల కాలువలకు రిపేర్ల కు నిధులు మంజూరు చేయాలని గత 25 సంవత్సరాలుగా పనిచేయుచున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని, వారికి వేతనాలు చెల్లించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిదండ మాజీ సర్పంచ్ ఆ దూరి కోటయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న ఎంపీటీసీ ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం పార్టీ కార్యదర్శి నందిగామ సైదులు. సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య, చన గాని సాంబయ్య, వట్టెపు చిన్న సైదులు, కామల్ల ప్రసాద్, మిల్లు వెంకయ్య, బండి లచ్చయ్య, రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికల్ ప్రధాన రహదారిలో గుంతలను పూడ్చిన యువ నాయకులు

రాయికల్,(వాయిస్ టుడే ): రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో ఉన్న గుంతలు ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక యువ నాయకులు మహమ్మద్ షాకీర్ మరియు అల్మాస్ స్వయంగా రంగంలోకి దిగారు. వారు యూత్ కాంగ్రెస్ తరపున ముందుకువచ్చి, రహదారిలో ఉన్న ప్రమాదకర గుంతలను సిమెంటుతో పూడ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల రక్షణకు తాము కట్టుబడినట్లు యువ నాయకులు తెలిపారు. "సంబంధిత అధికారులు స్పందించకపోయినా,మనం మాత్రం ఖాళీగా కూర్చోవద్దు. చిన్న ప్రయత్నమే అయినా ప్రజల కోసం చేయాలి," అని మహమ్మద్ షాకీర్ అన్నారు. ప్రముఖ రహదారిపై నిర్లక్ష్యంతో మనుషులు పడిపోవడం, వర్షాకాలంలో ప్రమాదాలు పెరగడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వారు స్వయం ప్రేరణతో ఈ పనిని చేపట్టారు.ఈ కార్యక్రమం ప్రజల్లో ప్రశంసలందుకుంది.



## వానాకాలం వరి నాట్లు ముమ్మరం!



కోదాడ : జూలై 27(వాయిస్ టుడే ప్రతినిధి): సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో వానాకాలం వరినాట్లు గత నాలుగు రోజులుగా మమ్మురంగా సాగుతున్నాయి. కోదాడ డివిజన్లో సాగర్ నీరు ,వర్షం ఒకేసారి రావడంతో దమ్ములు చేసిరైతులు నాట్లుప్రారంభించారు. ఆయకట్టు ప్రాంతాల్లో 90 శాతం మంది రైతులు, కూలీల కొరత వలన వడ్లు జల్లే పద్ధతి, అలికే పద్ధతి, డ్రమ్ము సీడర్తో వ్యవసాయంలో మమ్మురంగా చేస్తున్నారు. నాను ఆయకట్టు గ్రామాల్లో బావులు ,బోర్ల కింద సాగు చేస్తున్న రైతులకు వర్షం రావడంతో దమ్ములు చేస్తూ వ్యవసాయ పనులు మమ్ములను సాగుతున్నాయి.



## పారిశుద్ధ కార్మికునికి కుటుంబానికి ఆర్థిక సాయం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-27వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న మామిడిపల్లి ప్రవీణ్ అనారోగ్య కారణంగా మృతి చెందిన సందర్భంగా వారి సంస్కరణలకు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆదేశానుసారం పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు మున్సిపల్ సిబ్బంది ఎన్ రాజకుమార్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..



## పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-27వాయిస్ టుడే: పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులకు జిల్లా పద్మశాలి సంఘం అడ్హాక్ కమిటీ అధ్యక్షుడు వలస నీలయ్య ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన సామల సాయి అన్విత్ ను చేనేత వస్త్రంతో సత్కరించి జ్ఞాపిక బహూకరించి ఐదు వందల యాభై ఐదు రూపాయల నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య, పద్మశాలీ సంఘం నాయకులు బూర్ల లక్ష్మీనారాయణ, పెగడ చందు, సామల రాజేంద్ర ప్రసాద్, మంచికట్ల లక్ష్మీపతి, పర్శ రమేష్, మామిండ్ల రమేష్, పర్శ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన జాంగిర్ రాయికల్ పట్టణంలోని కోరుట్ల క్రాసింగ్ వద్ద రోడ్డు పక్కన గల ఓ కూలీపోయిన ఇంటిలో కుటుంబ సభ్యులతో అద్దెకు నివసిస్తున్నాడు. ఆదివారం జాంగిర్ మరణించడంతో దహన సంస్కారాలు జరిపేందుకు ఖర్చులకు చిల్లి గవ్వ లేదనే విషయం తెలుసుకున్న...అమెరికా నివాసి అనుప్ రెడ్డి స్పందించి స్థానిక ఐ కేర్ ఫౌండేషన్ (ఎన్జీవో) నిర్వాహకులు నాగిరెడ్డి రఘుపతి ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

